సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 23, మే 2024 పేజీలు - 8

# రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

## - పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు - జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఈనెల 24 నుండి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరగనుండగా, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా యస్.పి గారు ఒక

మిగతా 2లో

# నృసింహ జయంతి ఉత్సవాలు పరిసమాప్తి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం ఐన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలోగత మూడు రోజుల పాటు కొనసాగిన జయంతి ఉత్సవాలు.. బుధవారం సాయంత్రంతో నృసింహ ఆవిర్భావంతో ఉత్సవాలు ముగింపు పలికిన ఆలయ అర్చకులు. సాయంత్రం నృసింహ జయంతి-నృసింహ ఆవిర్భావం, నివేదన, తీర్థ ప్రసాద గోష్ఠి చేపట్టారు అర్చకులు, యాదాద్రి అలయములో జయంతి ఉత్సవాలు ముగింపుతో నేటి గురువారం నుండి పునఃప్రారంభం కానున్న సుదర్శన నరసింహ హోమం, నిత్యా,శాశ్వత కళ్యాణం, నిత్యా, శాశ్వత బ్రహ్మోత్సవం.. భక్తులచే జరుపబడే.. ఆర్జిత సేవలు నేటితో ప్రారంభం ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి ఆలయ ఈవో ఎం.భాస్కరరావు, డిఈఓ బి.భాస్కర్ శర్మ, ఏఈఓ దూశెట్టి కృష్ణ, సురేందర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 35,64,770.



# ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమిందర్ రెడ్డిని గెలిపించండి

## బీజేపీ కేంద్ర నాయకులు డికె.అరుణ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ నల్లగొండ పట్టణ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం, మునిసిపాలిటీ కార్యలయం, జిల్లా పరిషత్, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ప్రగతి కాలేజ్, గౌతమి కాలేజ్ లలో పర్యటించి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఒకటో నెంబర్ కు ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఇన్చార్జ్ సుభాష్ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు మెదక్ పార్లమెంట్ ప్రబారి బస్వాపురం లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి కౌన్సిలర్లు బోజ్జ నాగరాజు కంకణాల నాగిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు రావేల్లి కాశమ్మ ఆవుల మధు సుధాకర్ రెడ్డి శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# డి.కె అరుణకు స్వాగతం పలికిన రామరాజు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టపద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ కాబోయే ఎంపీ డి.కె.అరుణకు స్వాగతం పలికిన బీజేపీ నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో

# చేనేత కార్మికునికి ఆర్థిక సాయం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన జెల్లశ్రీను గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుదవారం ఉదయం మరణించినారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో చేనేత కార్మికుడు జేల్ల శ్రీను పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ నాయకులతో కలిసి రూ.5000 ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి నా వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మునుగోడు కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు పందుల ఉదయ్, సింగం గిరి, పందుల సంపత్,రావిరాల కుమారస్వామి, దొమ్మాటి లింగస్వామి, వనం సైదులు, జిట్టగోని సైదులు, మిర్యాల ఉమేష్,దుద్యాల గిరి తదితరులు పాల్గొన్నారు.



## సాధ్యం కానీ 6పథకాల అమలు పై ఒత్తిడి తేవాలంటే

# ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సాధ్యం గాని ఆరు పథకాల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలంటే బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎం.ఎల్.సి పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నగా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు. నియోజకవర్గ స్థాయిలో చాలామందికి ఉద్యోగాలు ఇప్పించిన, కాంట్రాక్టు ఉద్యోగస్తులని రెగ్యులర్ చేయించిన, రైతుబంధు రైతు బీమా ఉచిత విద్యుత్తు లాంటి ఎన్నో ఉపయోగకరమైన పనులు చేసినప్పటికీ వీనిని మనం ప్రజల్లో చెప్పుకోవడంలో విఫలమైనామని ఆవేదన వ్యక్తం చేసినారు. కాంగ్రెస్ పార్టీ వారు అమలుకు సాధ్యం కానీ ఆరు పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చినారని అన్నారు. అయినా ఇప్పటికి ఆ అబద్ధాలను ప్రజలు గమనించినారని అందువలన నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాలోని మొత్తం 34 నియోజకవర్గాలలోని సమస్యలపై ప్రశ్నించాలంటే, సాధ్యం కానీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలంటే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక అయినాఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరినారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నిక పరిశీలకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగర శ్రీనివాస్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోరుతూ

# బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఉప ఎన్నిక బిజెపి పార్టీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోరుతూ బుదవారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులతో పట్టభద్రులను కలిసి గుజ్జల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బూత్ కమిటీ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు, పందుల నరేష్, పెరుమాండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి బిజెపి నాయకులు ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల పరిధిలోని ఊకొండి గ్రామానికీ చెందిన గీత కార్మికుడు నకేరేకంటి అంజయ్య గౌడ్ మంగళవారం వృత్తి రిత్యా తన పొలంలోని తాటి చెట్టు ఎక్కి కల్లు తీసుకొని దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు గొలుసు తెగి తాడు పై నుండి జారీపడి మృతి చెందినారు. ఇట్టి విషయాన్ని బిజెపి జిల్లా నాయకులు మునుగోడు ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, మండల నాయకులు బోయపల్లి రవి గౌడ్ లు భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన బూర నర్సయ్య గౌడ్ నకేరేకంటి అంజయ్య దహన సంస్కార నిమిత్తం రూ.10,000 రూపాయలను బిజెపి నాయకులు ద్వారా పంపించినారు. ఇట్టి ఆర్థిక సహాయాన్ని మునుగోడు ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, మండల నాయకులు బోయపల్లి రవి గౌడ్ లు ఊకొండి గ్రామ బిజెపి నాయకులతో కలిసి, మారెడ్డి వెంకట్ రెడ్డి, బొమ్మగొని అనిల్, భీమగొని చంద్రమోహన్ గౌడ్, సిద్దగోని దశరథ, కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి శ్రీను, కట్లకుంట్ల మల్లేష్, బొడ్డుపల్లి వెంకన్న, బొడ్డుపెల్లి మహేష్, కొయ్యడి మధు, బోయపెల్లి రాజు, చందపాక అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల సమీపంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని ఆదేశించారు. పరీక్షా సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించ కూడదు అని పేర్కొన్నారు. విద్యార్దులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఎం.ఎస్ గార్డెన్‌లో బుధవారం 1983- 84 బ్యాచి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుపుకున్నారు. చౌటుప్పల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు బుధవారం ఒకే వేదికపై కలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానించి పూల బొకేలు అందజేశారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు తమ గురువుల చేత జ్యోతి ప్రజ్వలన చేయించి తమ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలు, అలనాటి, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. ఆట, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్, శ్రీమన్నారాయణ, స్వా మి గౌడ్, ఊడుగు వెంకటేష్ గౌడ్, పోలోజు భాస్కరాచారి, పాశం రఘుపతి, ఎస్ కే జానీపాషా, రాజపేట అశోక్, బొబ్బిల్ల ధణేష్, ఉస్మాన్, జగదీష్ ముజీబ్, మహాలక్ష్మి జయమ్మ, మేనమ్మ, పద్మ, పద్మజ, సంధ్యారాణి, జ్యోతి, శోభారాణి పాల్గొన్నారు.

# ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నరసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణచేశారు. నరసింహుని జన్మనక్షత్రం, జయంతి ఉత్సవాల సందర్భంగా ఆలయ ముఖ మండపంలో 1008 శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శతకలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రాల, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. ఆలయంలో సుమారు ఉత్సవం సుమారు రెండు గంటలు పాటు కొనసాగింది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం ప్రత్యేక పూజలు అర్చకులు, వేద పండితులు నిర్వహించారు. అనుబంధ ఆలయమైన పాత గుట్ట లోను స్వాతి నక్షత్ర పూజలు జరిగాయి. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో దేవదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఈవో ఎం.భాస్కరరావు, డిఈఓ బి.భాస్కర్ శర్మ, ఏఈఓ క్రిష్ణ, సూపరింటెండెంట్ రామారావు పాల్గొన్నారు.



# కోఆర్డినేటర్‌గా ముద్దం మల్లేష్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మోద్గులమల్లేపల్లి గ్రామానికి చెందిన ముద్దం మల్లేష్ గౌడ్‌ను నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించినట్లు ఎమ్మెల్సీ కన్వీనర్ కపిల్వాయి. దిలీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

# జిలుగా విత్తనాలు చల్లుకొని రసాయన ఎరువులను తగ్గించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి సుధాగాని శ్రీనివాస్ గౌడ్

### - సబ్సిడీపై జిలుగ విత్తనాలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి రైతు జిలుగా విత్తనాలు చల్లుకొని రసాయన ఎరువులను తగ్గించుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి సుధాగాని శ్రీనివాస్ గౌడ్ రైతులను కోరారు. బుదవారం పత్రిక ప్రకటన ద్వారా రైతులను కోరుతూ వానకాలం సీజన్ ప్రారంభమైనందున ప్రతి రైతు జిలుగా విత్తనాలు చల్లుకొని రసాయన ఎరువులను తగ్గించుకోనీ అధిక దిగుబడులు పొందాలన్నారు.జిలుగా విత్తనాలు కావాల్సిన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సంప్రదించలన్నారు. జిలుగు విత్తనాలు 30 కేజీల బస్తాలు 100 బస్తాలు అందుబాటులో వున్నాయి అన్నారు. 30 కేజీల జీలుగా బస్తాకు సబ్సిడీ పోను 1116 రూపాయలు చెల్లించి తీసుకోవలన్నారు. అందుకు రైతులు భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించి తీసుకువెళ్లన్నారు.

# యాదగిరిగుట్టలో లక్ష్మణ్‌కు స్వాగతం పలుకుతున్న రచ్చా శ్రీనివాస్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు బీజేపీ నేత, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ బుధవారం సాయంత్రం యాదగిరి గుట్టకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు లక్ష్మణ్ కు ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న బిజెపి నేత ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ వీరి వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల, పట్టణ అధ్యక్షులు గుంటిపల్లి సత్యనారాయణ, కర్రె ప్రవీణ్, నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నల్లబెల్లం, పటిక, పట్టివేత

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : బుధవారం తెల్లవారుజామున విశ్వసనీయ సమాచారం మేరకు కొండమల్లేపల్లి వద్ద ఒక ఆటోను పట్టుకుని 3.60 క్వింటాళ్ల నల్లబెల్లం, 80 కేజీల పట్టిక, ఐడీ లిక్కర్‌కు ఉపయోగించే 80 కేజీల పట్టిక స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని కొండమల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

### - కొండమల్లేపల్లిలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట జరిగిన ఘటన

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలో దేవరకొండ రోడ్డులోని ఎమ్మార్వో కార్యాలయం ముందు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన పల్లె వెంకటయ్య కొలుముంతలపాడు గ్రామానికి చెందిన ఆకారం కృష్ణయ్య తీవ్రంగా గాయపడ్డారు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, ’స్థాయి’ (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న ’అహం’తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన ’పాపానికి’ ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

*”జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్ఛల జలధితరంగ!”...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ”ప్రతిజ్ఞ” చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ”ఒకే దేశం.. ఒకే భాష” అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

”హిందీ దివస్” సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ”భారత యూనియన్”గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ”ఒకే దేశం ఒకే భాష” అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలువుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృతమైనదీ ఈ దేశం. ”భిన్నత్వంలో ఏకత్వమ”నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక అనే ఆర్ఎస్ఎస్ భావజాలంలోంచి పుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ ”మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు’ అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు ”చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని” హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె ”మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు” అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు. ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం ”మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది.

# సమాజ సేవే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యం

## స్వంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు అభినందనీయం

## రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యమూర్తి అరుణ్

## ఐవీఓ జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్ చౌదరి







కోదాడ, మేజర్ న్యూస్ : సమాజ సేవే ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ లక్ష్యమని రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యమూర్తి అరుణ్ అన్నారు. పట్టణంలోని లాన్స్ నాయక్ గోపయ్య చారి విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. ఐవీఓ జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్ చౌదరి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సింగారం రోడ్డుకు రూ. 2 లక్షలతో రోడ్డు మరమ్మతులు చేయించడం హర్షణీయం అన్నారు. ఐవీఓ జిల్లా అధ్యక్షుడు గుండా మధుసూదన్ చౌదరి మాట్లాడుతూ 2022 నుంచి సింగారం రోడ్డు మరమ్మతులు పూర్తికాకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా తన సతీమణి ఐవీఓ ఉమెన్స్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరగా 48 గంటల్లో రూ. 2 లక్షలతో రోడ్డు మరమ్మతులు చేయించినట్లు వివరించారు. పి సత్యబాబు, జగిని ప్రసాద్, గుండపునేని నాగేశ్వరరావు, ఎస్ ఎస్ రావు, రమేష్, గుండా లక్ష్మి పాల్గొన్నారు.

# నేడు బొడ్రాయి పండుగ నిర్వహణ గురించి సమావేశం



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : గురువారం ఉదయం 10 గంటలకు బొడ్రాయి గురించి సమావేశము ఏర్పాటు చేయబడునని బొడ్రాయి కమిటీ సభ్యులు పసునూరి యుగంధర్ రెడ్డి తెలిపారు. అందరు సమావేశానికి వచ్చి తమ అమూల్యమైన సలహాలు ఇవ్వగలరని కోరడం జరిగింది.

# మంత్రి ఉత్తమ్ పై ఆరోపణలు అవాస్తవం

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ధ్వజం



కోదాడ, మేజర్ న్యూస్ : మంత్రి ఉత్తమ్‌పై బీజేపీ ఎమ్మెల్యే, శాసనసభా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఆరోపణలు చేస్తున్నట్లు వాపోయారు. మంత్రి ఉత్తమ్‌ది మచ్చలేని వ్యక్తిత్వం అన్నారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, వంగవీటి రామారావు, మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ గందం యాదగిరి, శివయ్య, దావల్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా యర్రవరం లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణోత్సవం







కోదాడ, మేజర్ న్యూస్ : యర్రవరంలో దూళ్లగుట్టపై వెలసిన బాల ఉగ్ర లక్ష్మీనర్సింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, సీతారామిరెడ్డి, మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, వీరేపల్లి నాగేశ్వరరావు, బి భాస్కర్‌రావు, వీరేపల్లి బ్రహ్మయ్య, మధు, బి ఉపేందర్, చిన్న గోపయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

## నీటి పారుదల శాఖ ఈఈ సత్యనారాయణ





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని నీటి పారుదల శాఖ ఈఈ సత్యనారాయణ అన్నారు. ఆస్క్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ ముగింపు సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ఆస్క్ అధ్యక్షులు బల్గూరి స్నేహ దుర్గయ్య, ఏఈ బల్గూరి దుర్గయ్య, మాతంగి ప్రభాకర్‌రావు, యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, నందిపాటి సైదులు, పి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, బుచ్చారావు, సైదులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు, పట్టభద్రుల సమావేశంలో పాల్గొని నాయకులకు ఎన్నికలకు సంబంధించిన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తెలంగాణలో జరిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, కెసిఆర్ చేసిన పనులను ఒక్కసారి నెమర వేసుకొని తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరవద్దని గుర్తు చేసి కచ్చితంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిశీలకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు, నాయకులు సురేందర్ నాయక్, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, మహేశ్వరం మల్లికార్జున్, రేసు వెంకటేశ్వర్లు, గాడుదుల లింగరాజు, మొగుళ్ళ వెంకన్న గౌడ్, బత్తుల విద్యాసాగర్, విజయకుమార్, వీరు యాదవ్ పాల్గొన్నారు.

# పోస్టల్ భీమా సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి

### పోస్టల్ జిల్లా సూపరిన్‌డెంట్ వెంకటేశ్వర్లు




నడిగూడేం,మేజర్‌న్యూస్:పోస్టల్ భీమా సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ జిల్లా సూపరిన్‌డెంట్ వెంకటేశ్వర్లు అన్నారు.మండలం లోని వల్లాపురం లోపల్లా రవిందర్ ఇటీవల టాక్టర్ ప్రమాదంలోమృతి చెందాడు.అతను 396 లు చెల్లించి పోస్టాఫీసు లో టాటా ఏఐజీ 10 లక్షల భీమా చేసాడు.ప్రమాద భీమా కింద మంజూరు అయిన పది లక్షల చెక్కు ను పోస్టల్ జిల్లా సూపరిన్‌డెంట్ వెంకటేశ్వరు, ఇతర అధికారులు మృతుతుని భార్య సునీత కు అందజేసారు.ఈకార్యక్రమం లోపోస్టల్ మేనేజర్ రాజేష్ రెడ్డి,మాజీ సర్పంచ్‌వట్టికూటి చంద్రయ్య,హుజూర్‌నగర్ పోస్టు మాస్టర్ షేక్ ఖజామియా,సొసైటీ డైర క్టర్ వెంకన్న,నూకపంగు ఈదయ్య, రామకోటి,పోస్టల్ ఉద్యోగులు జేరిన రమేష్, మణికంఠ, రామనర్సయ్య, ఉప్పలయ్య, కావ్యా, శ్యామ వీరబాబు,నజీర్, దుర్గాప్రసాద్,వెంకటేశ్వర్లు,తేజా, అహ్మద్ బాబా, శరత్, హారిక, వెంకన్న,వంశీ తదితరులు పాల్గొన్నారు.


# టెండర్ కం వేలం వాయిద



కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని ధర్వేశిపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద బుధవారం అధికారులు టెండర్ కం వేలం నిర్వహించారు. చలువ పందిళ్ళు,ఎలక్ట్రికల్ డెకరేషన్,ప్రిటింగ్,రంగులు సున్నాలు,మైక్ డిజిటల్ సౌండ్‌లకు వేలం నిర్వహించారు.మల్టికలర్ ప్లెక్సీబ్యానర్,కిరాణ సామాగ్రి సరఫరా,అమ్మవారి వస్త్రాలు, విఐపీల కండువలు, ఎలక్ట్రికల్ సామాగ్రి,నీటి సౌకర్యం సామన్లుకు సరైన వేలం రాకపోవడంతో వాయిద వెస్తున్నట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ఈవో జయరామయ్య, చైర్మన్ అలుగు బెల్లి నర్సిరెడ్డి,ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మీ, సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు,లింగస్వామి,ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు ఎమ్మెల్యే కుంభంను ఆహ్వానించిన గ్రామస్తులు

వలిగొండ, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని అరూర్ గ్రామములో జరగబోవు శ్రీచెన్నకేశవ జాతరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ఆహ్వానిస్తు కరపత్రంను అందజేసారు.వీరిలో మాజీ ఎంపిపి చెట్టెడి జనార్దన్‌రెడ్డి,కాంగ్రేస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్,కిసాన్ కాంగ్రేస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,మాజీ ఎంపిటిసి బైకాని ముత్యాలు, గౌడ్ సంఘం అధ్యక్షులు కళ్ళెం బాల శంకర్,నాయకులు ఆవుల సత్యనారాయణ,జక్కిడి నర్సిరెడ్డి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రవికుమార్,యూత్ కాంగ్రేస్ నాయకుడు ఎలిమినేటి సంతోష్ కుమార్, కరుణాకర్ రెడ్డి,రాజు పాల్గోన్నారు.



# తీన్మార్ మల్లన్నను అత్యధిక మోజార్టీతో గెలిపించాలి

### - కంకల కిష్టయ్య




వలిగొండ మేజర్‌న్యూస్ఃఈనెల 27వ తేదిన జరుగుతున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఎప ఎన్నికల సందర్భంగా వరంగల్,ఖమ్మంమరియు నల్లగొండ జిల్లా నుండి కాంగ్రేస్ పార్టీ తరుపున పోటి చేస్తున్న తీన్మార్ మల్లన్న యువకులు,మేధావులు అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాటలాడుతు ప్రశ్నించే గొంతుక మల్లన్న అని తెల్పారు.గత ఎన్నికలలో కేవలం స్వల్ప మోజార్టీతో ఓడిపోయారని,ఈ సారి ఎలాగైన గెలిపించుకోవలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రేస్ నాయకులు బత్తిని లింగయ్య,కాసుల వెంకన్న,మాజీ వార్డు సభ్యులు మైసోల్ల యాదగిరి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లెర్ల సుధాకర్,మైనార్టీ జిల్లా నాయకులు ఎండి ఖేర్షిద్,బత్తిని సత్యనారాయణ,కొండూరు అంజయ్య,అనిల్ అన్న యువ సేన అధ్యక్షులు కొండూరు సాయి తదితరులు పాల్గోన్నారు.

# దాసిరెడ్డిగూడెం గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా బోడిగే అయిలయ్య ఎన్నిక



వలిగొండ, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని దాసారెడ్డిగూడెం గ్రామములోని గౌడ కులస్దులు నూతన కమీటిని ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక యాదాద్రి భువనగిరి జిల్లా కో-అపరేటివ్ ఇన్స్‌పెక్టర్ కె.దశరధ ఎన్నికల అధికారి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా బోడిగే అయిలయ్యను అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా దంతూరి దుర్గయ్య గౌడ్, కార్యదర్శిగా బాలగోని మల్లయ్య గౌడ్,డైరెక్టర్లుగా బి.సత్తయ్య,గోద అచ్చ య్య గౌడ్, కాటం గణేష్ గౌడ్,బందారపు రాములు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమములో గ్రామ గౌడ కుల పెద్దలు పెద్దగౌడ్, బిక్షపతి గౌడ్, లింగాస్వామి గౌడ్, నరసింహ గౌడ్,మల్లయ్య గౌడ్,కృష్ణగౌడ్,పరమేష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - దబ్బటి శేఖర్



భువనగిరి మేజర్‌న్యూస్ ః ఈనెల 27వ తేదిన జరుగనున్న పట్టభద్రుల ఎన్నికలలో అందరు పట్టభద్రులు తమ ఓటును వినియోగించు కోవాలని సమాచార భక్కు చట్టం-2005 యాదాద్రిభు వనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటి శేఖర్ కోరారు. ఈ సందర్బంగా మాటలాడుతు సమాజంలోని సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని ,పోరాడే వ్యక్తిని ఎన్నుకోవాలని అన్నారు.

# డాక్టర్ లక్ష్మణ్‌ను సన్మానించిన రత్నపురం శ్రీశైల్యం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణంనకు ఈనెల 27వ తేదిన జరగబోవుచున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్బంగా జిల్లా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ లక్ష్మణ్‌ను భువనగిరి పట్టణ బిజెపి శాఖ ప్రదాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం ఘనంగా శాలువాతో సన్మానించారు.

# మొదటి ప్రాధాన్యత ఓటుతో మల్లన్నను గెలిపించాలి

### - రామచంద్రగౌడ్





మోత్కూర్ మేజర్‌న్యూస్ఃఈనెల 27వ తేదిన ,రుగుతున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్బంగా వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉమ్మడి జిల్లాల నుండి కాంగ్రేస్ పార్టీ తరుపున పోటి చేస్తున్న తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపాల్ కేంద్రంలో కాంగ్రేస్ పట్టణ అధ్యక్షులు గుండగోని రామ యంద్రగౌడ్ ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తీన్మార్ మల్లన్న సభ్యులు టి.రవి కుమార్‌తో కలసి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమములో మండల కాంగ్రేస్ మాజీ అధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి,జిల్లా కాంగ్రేస్ నాయకులు అవిశెట్టి విలిమల్లు, యూత్ కాంగ్రేస్ జిల్లా కార్యదర్శులు మందుల సురేష్,కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహ,బయ్యాని రాజు పాల్గోన్నారు.

### కామాఖ్య ఆలయంలో

# ఉత్తమ్ దంపతుల పూజలు

కోదాడ, మేజర్ న్యూస్ : గౌహతిలో కొలువైన కామాఖ్య ఆలయాన్ని మంత్రి ఉత్తమ్, పద్మావతి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో మంత్రి ఉత్తమ్ దంపతులు గౌహతిలో నివాసం ఉన్న సమయంలో స్నేహితుడైన కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్యే రెకీబుద్దీన్ అహ్మద్ సాదరమైన ఆతిధ్యాన్ని అందించాడు.





## తీన్మార్ మల్లన్న నువ్వు రాజకీయ నాయకుడివా.. జర్నలిస్ట్ వా...

### - ఖమ్మం వరంగల్ నల్లగొండ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఐతగోని రాఘవేందర్




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరితో ఉన్న తీన్మార్ మల్లన్న రాజకీయ నాయకుడా.. లేక జర్నలిస్టునా అని తెల్చుకోవాలని వరంగల్, ఖమ్మం, నల్లగొండ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఐతగోని రాఘమేచర్ సవాల్ విసిరారు. చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో పట్ట భద్రుల ప్రచారంలో భాగంగా రాఘవేంద్ర ఇంటింటికి వెళ్ళి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుంటే అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయ రుగు పులు ముతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీల మార్పును చూసి ఊసరవెల్లులే సిగ్గు పడుతున్నాయని విమర్శిం చారు. కోమటిరెడ్డి బ్రదర్స్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నోటికి వచ్చిన బూతులు తిట్టి నేడు వారి మోచేతి నీళ్లు తాగుతున్నారని అన్నారు. రాష్టంలోని నిరుద్యోగ యువత, రైతు, బడుగు బాహిన వర్గాల సమస్య కోసం పని చేయని వారు ఎమ్మెల్సీ పోటీలో నిలబడ్డారని ఆరోపించారు జర్నలిస్టుగా 10 సంవత్సరాలు ప్రజాసమస్యల కోసం పని చేశానని తెలిపారు. రాష్టంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యో గులు, నిరుద్యోగూల పక్షాన నిలబడి పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నానని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు దోరకకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలు నిరుద్యోగులకు 80 శాతం అవకాశాలు కల్పించాలని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటానని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థతో పని చేస్తున్న వారికి ప్రమాద భీమా రూ.20 లక్షల రూపాయలు కల్పించాని డిమాండ్ చేశారు. రిటైర్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమాల చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశా యాజమానులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి దాపురించిందని అన్నారు. పట్టాభద్రులంతా 20వ నంబర్లో ఉన్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కట్టెబోయిన అనిల్ కుమార్‌ను కలిసిన తీన్మార్ మల్లన్న టీం



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలోని తన నివాసంలో వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న టీమ్ నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచ్చార్జ్ సభ్యులు రవి కుమార్ ముదిరాజ్, వవ్విలా శివ ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టె బోయిన అనిల్ కుమార్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి అనిల్ కుమార్ పలు సలహాలు, సూచనలు డాటని ఇవ్వడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధిస్తారు అని తెలియజేయడం జరిగినది. అనంతరం అనిల్ కుమార్ చేతులమీదుగా తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎన్నికకి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## మట్టిని తరలిస్తున్న ఆక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి

### – ఎరుకల వెంకటేష్ గౌడ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని వేల్పుపల్లి గ్రామములోని పెద్దమ్మ చెరువు, గొర్రెకుంట చెరువులలో ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు తీసుకో కుండ ఆక్రమార్కులు తమకు ఇష్టం వచ్చిన విధంగా మట్టిని తరలించుకు పోతున్నారని మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎరుకల వెంకటేష్ అన్నారు. ఈ సందర్బంగా మాటలాడుతు గతంలో కూడ ఇక్కడి నుండే మట్టిని తరలించినారని, మరల గత 3 రోజులుగా మట్టిని తరలిస్తున్నారని తెల్పారు. సంబందిత అధికారులకు తెలిసిన తెలియనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇకనైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేనిచో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెల్పారు.

## స్వయంబు శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రం

### – రాములు గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః మండల పరిదిలోని నమాత్‌పల్లి గ్రామములో వెలసిన స్వయంబు శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహస్వామి జన్మం నక్షత్రంను పురస్కరించుకుని గిరి ప్రదక్షణ నరసింహ ఉపవాసకులు బత్తిని రాములు గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కమీటి చైర్మన్ లక్ష్మి నారాయణగౌడ్ పాల్గోని గిరిప్రదక్షణ కార్యక్రమమును ప్రారంబించారు.లక్ష్మి నరసింహస్వామి జయంతి ఉత్సవాల సందర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమములు నిర్వహించారు. స్వాతి నక్షత్రం ప్రతి నెల గిరిప్రదక్షణ నిర్వహిస్తున్నట్టు తెల్పారు.ఈ కార్యక్రమమునకు జిల్లా నలమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గోన్నారు.

## సామాజిక సేవా కార్యకర్తలకు సన్మానం



మోత్కూర్ మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని పాటిమట్ల గ్రామానికి చెందిన "మాతృదేవోభవ పితృదేవోభ"సంస్దను ప్దాపించి 5 సంవత్సరాలు పూర్తి అయినందున ,ఉమ్మడి రాష్ట్రంలో సామాజిక సేవ చేసే వారిని గుర్తించి గురువారం హైద్రాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో సన్మానించినారు.ఈ విషయంను ఆ సంస్ద వ్యవస్దాపక అధ్యక్షులు కురుమేటి నవీన్ తెల్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బాగా సందీప్ కమీషనర్ ఆఫ్ రెవెన్యూ ఆఫీస్,డాక్టర్ సంపత్ కుమార్ ప్రపంచ ప్రఖ్యాత పొందిన రక్తదాత 300సార్లకు పైగ రక్తదానం చేసిన వ్యక్తి అని తెల్పారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్థులు



గుండాల మేజర్‌న్యూస్ఃమండల కేంద్రంలోని విద్యుత్ శాఖ అధికారులు విధులలో ఉండి కూడ ప్రైవేట్ వ్యక్తి అన్నపర్తి ప్రవీణ్ కరెంట్ స్దంబాలను ఎక్కించడంతో ,రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగలి ప్రమాదం జరిగినదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో గ్రామస్దులు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించి విద్యుత్‌ను నిలిపివేయడంతో మండల కేంద్రంలో కరెంట్ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడినారు. ఈ సందర్బంగా సబ్‌స్టేషన్ అపరేటర్ శ్రీనివాస్‌రెడ్డిని రూంలో వేసి బందించినారు. కార్యలయం ముందు ధర్నా నిర్వహించారు.ప్రమాదానికి గురైన ప్రవీణ్‌ను విద్యుత్ అధికారులు మోత్కూర్ ఏడి బాలు నాయక్ పరామర్శించి తక్షణమే వైద్య సదుపాయం అందించి నిర్లక్ష్యనికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని బాధితునికి తెల్పాడంతో అందోళనలు నిలిపివేసారు.

## శాసనమండలికి మల్లన్నను పంపుదాం

### – ప్రమోద్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంధాలయంలో తీన్మార్ మల్లన్న గెలుపును కోరుతు భువనగిరి మున్సిపాల్ కాంగ్రేస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ మరియు భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాటలాడుతు రానున్న 27 తేదిన జరుగుతున్న శాసనమండలి ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించుకుని పంపాలని కోరారు.ప్రశ్నించే గొంతు కేసిఆర్‌పైననే పోరాటం చేసినదని తెల్పారు. సిరియల్–2పై మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరారు. బీఆర్‌ఎస్ పాలనలో మల్లన్నపై 56కేసులు పెట్టారని అయిన బెదరిని మల్లన్న ను శాసనమండిలికి పంపి యువత మరియు పట్టభద్రుల సమస్యలపై పోరాటాలను చేస్తారని తెల్పారు.ఈ కార్యక్రమములో నాకోటి రాము, బాలేశ్వర్, సురపంగ చందు, ఏడుమేకల మహేష్ కుమార్,ఉపేందర్ గేస్ పాల్గోన్నారు.

## గోపి కుటుంబానికి ఆర్థిక సాయం

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క) ఆధ్వర్యంలో బిఎస్ఎన్ ఎల్ ఉద్యోగి దివంగత గోపి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బల్గూరి దుర్గయ్య రూ. 5 వేలు, ఆస్క సభ్యులు రూ. 5 వేలు మొత్తం రూ. 10 వేలు నీటి పారుదల ఈఈ సత్యనారాయణ చేతుల మీదుగా గోపి కుటుంబానికి అందజేశారు. ఆస్క అధ్యక్షులు బల్గూరి స్నేహ దుర్గయ్య, మాతంగి ప్రభాకర్‌రావు, యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, నందిపాటి సైదులు, పి.వెంకటేశ్వర్లు, వెంకట రత్నం, బుచ్చారావు, సైదులు పాల్గొన్నారు.

